ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 22.06.2026 సమయం:19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సహా దేశాల భద్రతకు తలెత్తుతున్న కొత్త సవాళ్లను ఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ జాతీయ సలహాదారుల సమావేశంలో చర్చిస్తున్నారు.

2. దేశ అభివృద్ధిలో కేంద్ర పారిశ్రామిక భద్రతా సిబ్బంది ఆర్థిక సైనికులుగా వ్యవహరిస్తున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.

3. లక్నోలో ఒక కోచింగ్ సెంటర్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో 14 మంది విద్యార్థులు మరణించారు.

4. లండన్ లో జరుగుతున్న FIH ప్రో లీగ్ హాకీ టోర్నమెంట్ లో భారత్ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో రేపు తలపడుతుంది.

**REV BRICS - NSA MEETING:**

న్యూఢిల్లీలో బ్రిక్స్ జాతీయ భద్రతా సలహాదారుల సమావేశం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ అధ్యక్షత వహిస్తున్నారు. ఈ కూటమిలోని 11 సభ్య దేశాల భద్రతా అధిపతులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. ఈ దేశాలలో భారతదేశం, బ్రెజిల్, చైనా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, యూఏఈ ఉన్నాయి. 'నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సాంప్రదాయేతర భద్రతా సవాళ్లు' అనే ఇతివృత్తంపై ఈ సమావేశం

ప్రధానంగా దృష్టి సారిస్తుంది. వేగంగా మారుతున్న జాతీయ భద్రతా ముప్పుల స్వభావం, అలాగే సరికొత్త సాంకేతికతల వల్ల ఎదురవుతున్న భద్రతా నష్టాల పాత్రపై చర్చలు కేంద్రీకృతం చేశారు. ప్రతినిధులు సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ రంగంలో లోపాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ముప్పులను కూడా పరిశీలిస్తారు. ఇటీవల జరిగిన 'ఉగ్రవాద నిరోధక బ్రిక్స్ సంయుక్త వర్కింగ్ గ్రూపులు' 'సమాచారం, సమాచార మార్పిడి సాంకేతికతల వినియోగంలో భద్రత'కు సంబంధించిన ఫలితాలను జాతీయ భద్రతా సలహాదారులు, ప్రతినిధి బృందాల అధిపతులు సమీక్షిస్తారు. భారత్ 2012, 2016, 2021 సంవత్సరాలలో ఈ కూటమికి నాయకత్వం వహించిన తర్వాత, ప్రస్తుతం 2026 లో నాల్గవ సారి బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపట్టిన తరుణంలో ఈ సమావేశం జరుగుతోంది. 2025 రియో సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యక్తపరిచిన ప్రజా-కేంద్రిత దార్శనికతను ప్రతిబింబిస్తూ, భారతదేశ అధ్యక్షత 'స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం' అనే ఇతివృత్తంతో కొనసాగుతోంది.

NSD

**BRICS NSA:**

న్యూఢిల్లీలో జరుగుతున్న 16వ బ్రిక్స్ (BRICS) జాతీయ భద్రతా సలహాదారుల సమావేశం సందర్భంగా, జాతీయ భద్రతా సలహాదారు (NSA) అజిత్ దోవల్ ఈరోజు ఇరాన్ ఎస్ఎన్ఎస్సీ (SNSC) రక్షణ వ్యవహారాల డిప్యూటీ సెక్రటరీ ఘదీర్ నెజామిపూర్‌తో సమావేశమయ్యారు. పశ్చిమ ఆసియాలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను ఇరుపక్షాలు సమీక్షించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే బ్రిక్స్ వేదికగా సహకారం భారత్-ఇరాన్ ద్వైపాక్షిక సంబంధాల గురించి కూడా వారు చర్చించారు. మరో సమావేశంలో, ఇథియోపియా జాతీయ నిఘా  భద్రతా విభాగానికి చెందిన అనాలిసిస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మిలియన్ లెమా తాదెస్సేతో అజిత్ దోవల్ భేటీ అయ్యారు.

NSD

**EVE CISF- HQ:**

జాతీయ అభివృద్ధిలో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ కీలక పాత్రను కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు ప్రముఖంగా ప్రస్తావించారు. దేశ

వృద్ధికి సీఐఎస్ ఎఫ్ సిబ్బంది దేశ ఆర్థిక సైనికులుగా పనిచేస్తారని అన్నారు. న్యూఢిల్లీలో సీఐఎస్ఎఫ్ నూతన 'ఫోర్స్ హెడ్‌క్వార్టర్స్' భవనానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. సిబ్బంది, వారి కుటుంబాల మానసిక శ్రేయస్సును నిర్ధారించడానికి వేలాది మందికి చురుకుగా కౌన్సిలింగ్ అందిస్తున్న సీఐఎస్ఎఫ్ 'ప్రాజెక్ట్ మన్' ను మంత్రి అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ఆయుష్మాన్ CAPF ద్వారా నగదు రహిత ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలతో పాటు కేంద్ర సాయుధ పోలీస్ బలగాల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని సంజయ్ చెప్పారు. ఈ సందర్భంగా, సీఐఎస్ఎఫ్ బహుళ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను కూడా సంజయ్ కుమార్ ప్రారంభించి దేశానికి అంకితం చేశారు.

NSD

**TELANGANA CM:**

భారత వాయు సేన ఆధ్వర్యంలో నిర్మించనున్న ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను అన్ని వసతులతో అభివృద్ధి చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని రక్షణ శాఖ కార్యాలయం కర్తవ్య భవన్‌లో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమావేశమై గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు అంశాల్లో పూర్తిగా సహకరిస్తామని రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి తెలియజేశారు. భారత వాయుసేన టెర్మినల్‌తో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్‌తో పాటుగా కార్గో, ఎంఆర్‌వో, హ్యాంగర్ సౌకర్యాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేంద్ర రైల్వే, సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో కూడా ఈ సాయంత్రం సమావేశమయ్యారు.

NSD

**FUR. REV-LUCKNOW FIRE:**
ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని అలీగంజ్ ప్రాంతంలో ఈ మధ్యాహ్నం జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 14 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. అలీగంజ్ లోని పురానియా ప్రాంతంలో ఒక దుకాణంపై అంతస్తులో నడుస్తున్న కోచింగ్ సెంటర్‌లో ఈ అగ్నిప్రమాదం సంభవించింది. విద్యార్థుల్లో ఇది తీవ్ర భయాందోళనలను రేకెత్తించింది. ఈ ప్రమాదంలో పలువురు గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రుల్లో చేర్చారు. ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్ మీడియాతో మాట్లాడుతూ... భవనంలోని యానిమేషన్ సెంటర్‌లో ఉన్న 16 నుండి 18 సంవత్సరాల వయస్సు గల 14 మంది విద్యార్థులు అగ్ని ప్రమాదంలో మరణించారని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది భవనంలోని మూలలు, వాష్ రూమ్‌లు ఇతర ప్రాంతాలలో మిగిలిన విద్యార్థుల కోసం గాలిస్తున్నట్లు ఆయన చెప్పారు. భవనం లోపల ఒక్కసారిగా చెలరేగిన మంటలు వేగంగా వ్యాపించడంతో ప్రజలు లోపలే చిక్కుకుపోయినట్లు సమాచారం. కోచింగ్ సెంటర్, గేమ్ జోన్, షోరూమ్‌లు ఉన్న ఒక షాపింగ్ కాంప్లెక్స్‌లో ఈ ప్రమాదం జరిగింది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ ప్రమాద తీవ్రత దృష్ట్యా తన అలీగఢ్, ఫిరోజాబాద్ జిల్లాల పర్యటనను మధ్యలోనే రద్దు చేసుకుని, పరిస్థితిని సమీక్షించేందుకు తిరిగి లక్నో చేరుకున్నారు.

NSD

**PM-LUCKNOW FIRE:**
ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జరిగిన అగ్నిప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా పోస్ట్‌లో ఆయన స్పందిస్తూ... మరణించిన వారి కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి రెండు లక్షల రూపాయల చొప్పున, గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మోదీ మృతుల కుటుంబాలకు తన సానుభూతిని తెలియజేశారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రధానమంత్రి ప్రార్థించారు.

NSD

**AADHAAR APP – RECORD:**

ఈ ఏడాది జనవరిలో ప్రారంభమైనప్పటి నుండి ఆధార్ యాప్ 3.1 కోట్లకు పైగా డౌన్‌లోడ్‌లను దాటింది. ఈ యాప్‌ను ప్రజలు అధికంగా స్వీకరించడం, సేవలను వారి చేతివేళ్ల వద్దకు తీసుకురావడంలో యాప్‌పై వారికి ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ తెలిపింది. దాదాపు నలభై లక్షల మంది ప్రజలు ఈ యాప్‌ని ఉపయోగించి తమ మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోగా, సుమారు 8 లక్షల 50 వేల మంది తమ చిరునామాను అప్‌డేట్ చేసుకోవడానికి ఈ యాప్‌ను ఉపయోగించారు. ఈ యాప్‌లో ఒకే క్లిక్‌తో లాక్ లేదా అన్‌లాక్ చేసే సదుపాయం, ఉనికిని ధృవీకరించడానికి ఫేస్ వెరిఫికేషన్, అథెంటికేషన్ హిస్టరీ, భౌతిక విజిటింగ్ కార్డ్‌లకు బదులుగా సులభంగా కాంటాక్ట్‌లను పంచుకోవడానికి వీలుగా క్యూఆర్ ఆధారిత ఎడిట్ చేసుకోదగిన కాంటాక్ట్ కార్డ్ వంటి మరికొన్ని ఫీచర్లు కూడా ఉన్నాయి.

NSD

**STARMER-RESIGNS:**

యునైటెడ్ కింగ్‌డమ్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ తన స్వంత పార్టీ నుండి పెరుగుతున్న అంతర్గత ఒత్తిడి మధ్య ప్రధానమంత్రి పదవికి, లేబర్ పార్టీ నాయకత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. స్టార్మర్ తన భార్యతో కలిసి 10 డౌనింగ్ స్ట్రీట్ వెలుపలికి రాగా, అక్కడ ఉన్నవారు హర్షధ్వానాలు, చప్పట్లతో వారికి వీడ్కోలు పలికారు. రెండేళ్ల క్రితం తాను డౌనింగ్ స్ట్రీట్‌కు చేరుకున్న క్షణాన్ని తన జీవితంలోనే " అత్యంత గర్వించదగిన క్షణం"గా ఆయన గుర్తు చేసుకున్నారు. లక్షలాది మంది ప్రజల జీవితాలను మార్చాలనే లక్ష్యంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. సెప్టెంబర్‌లో పార్లమెంటు తిరిగి ప్రారంభం కావడానికి ముందే కొత్త నాయకుడు ఎంపికయ్యే వరకు తాను ఈ పదవిలో కొనసాగుతానని ఆయన తెలిపారు.

NSD

**INDIA FIH PRO:**

**FIH** ప్రో లీగ్ లండన్ రౌండ్ ప్రారంభ మ్యాచ్‌లో భారత పురుషుల హాకీ జట్టు రేపు చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో తలపడుతుంది. 2024లో చైనాలోని హులున్‌బుయిర్‌లో జరిగిన ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ సమరం తర్వాత భారత్, పాకిస్తాన్ ముఖాముఖి తలపడటం ఇదే మొదటిసారి. ఆనాటి మ్యాచ్‌లో భారత్ 2-1 తేడాతో విజయం సాధించింది. గత 10 ఏళ్లలో ఈ రెండు జట్ల మధ్య ఉన్న రికార్డులను పరిశీలిస్తే భారత్‌కే భారీ ఆధిక్యం ఉంది. గత 17 మ్యాచ్‌ల్లో 15 విజయాలు, రెండు డ్రాలతో భారత్ ఓటమి లేకుండా అజేయంగా కొనసాగుతోంది. ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్ రోటర్‌డ్యామ్ లెగ్ చివరి మ్యాచ్‌లో నిన్న ప్రపంచ నంబర్ టూ జట్టు నెదర్లాండ్స్‌పై 3-2తో విజయం సాధించిన భారత హాకీ జట్టు, అదే జోరును ముందుకు తీసుకెళ్లాలని భావిస్తోంది.

NSD

**TAPAN DP-I 22.06.2026**

**REV BRICS - NSA MEETING**

The BRICS National Security Advisers meeting is underway in New Delhi. The two day meeting is chaired by National Security Advisor Ajit Doval which brings together security chiefs from the bloc's 11 member countries. These include India, Brazil, China, Egypt, Ethiopia, Indonesia, Iran, Russia, Saudi Arabia, South Africa and UAE. The meeting will focus on the theme 'Non-traditional security challenges confronting the world today', with discussions centred on the rapidly evolving nature of national security threats and the role of new technologies in emerging security risks. Delegates will also examine cybersecurity, digital vulnerabilities and artificial intelligence-driven threats. National Security Advisers and heads of delegation will review outcomes from recently held BRICS Joint Working Groups on Counter-Terrorism and Security in the Use of Information and Communication Technologies. The gathering takes place as India holds the BRICS Chairship for the fourth time in 2026, having previously led the grouping in 2012, 2016 and 2021. India's chairmanship operates under the theme 'Building for Resilience, Innovation, Cooperation and Sustainability', reflecting Prime Minister Narendra Modi's people-centric vision articulated at the 2025 Rio Summit. The bloc's agenda has expanded considerably

beyond its initial economic focus to encompass three core pillars - political and security cooperation, economic and financial partnership, and people-to-people exchanges.

**<><>AMAN/1353 HRS**

**BS EP-I 22-06-2026**

**BRICS NSA**

On the sidelines of the 16th BRICS National Security Advisor's meeting, NSA Ajit Doval today met Deputy Secretary for Defense Affairs of the SNSC of Iran, Ghadir Nezamipour in New Delhi. The Ministry of External Affairs said that both sides reviewed the ongoing situation in West Asia. They also discussed cooperation under the BRICS platform and India-Iran bilateral ties. Mr Doval also met the Executive Director of Analysis at the National Intelligence and Security Service of Ethiopia, Million Lema Tadesse. Both sides explored areas of cooperation to enhance and deepen the India-Ethiopia Strategic Partnership.

**<<<>>> AKSHIT/1655**

**TAPAN DP-1 22.06.2026**

**CISF- HQ**

Minister of State for Home Affairs, Bandi Sanjay Kumar today highlighted the critical role of the Central Industrial Security Force (CISF) in national development. Speaking at the Bhoomi Pujan and e-inauguration ceremony of CISF Headquarter Building in New Delhi, he stated that CISF personnel act as the country’s economic soldiers securing nation’s growth. The Minister announced a series of major infrastructure updates, technological advancements, and historic welfare measures sanctioned by the Ministry of Home for the welfare of the troops. He lauded CISF's Project Mann, which actively provides counseling to thousands of personnel and their families to ensure psychological well-being.

**Byte- Bandi Sanjay Kumar**

**<><>AMAN/1339 HRS**

**BHUPENDRA:HC EP-I 22.06.2026**

**FUR. REV-LUCKNOW FIRE**

**14 students** died in a tragic fire incident in Aliganj area of Lucknow in Uttar Pradesh this afternoon. The fire broke out at a coaching centre operating above a shop in puraniya area of Aliganj, triggering panic among students. Some people got injured and have been admitted to the

hospitals. Talking to media, Deputy Chief Minister of Uttar Pradesh Brajesh Pathak said that **14 students** aged between 16 to 18 years have died as they were present at the animation centre in the building. He said that fire fighters are searching for students in the corners, washrooms and other areas of the building.

The blaze reportedly erupted inside the institute building and spread rapidly, trapping people inside. It was a shopping complex having coaching, game zone and showrooms in it. Fire brigade teams, police personnel and district administration officials rushed to the spot and launched rescue and evacuation efforts. Some students saved themselves by hiding in the washroom of the coaching and some people tried to save their lives by jumping from the first floor. Chief Minister of Uttar Pradesh Yogi Adityanath spoke to the DGP and additional Chief Secretary (Home) to find the reasons for the fire and monitor the rescue and relief work. He said that the culprits will not be spared. He left his visit to Aligarh and Firozabad districts incomplete and returned back to Lucknow to monitor the fire incident.

**<><>SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/PH/MAIL/1800 HRS**

**BS EP-I 22.06.2026**

**AADHAAR APP - RECORD**

The Aadhaar App has crossed over 31 million downloads since it was launched in January this year. The Ministry of Electronics and Information Technology said that the growing adoption reflects people confidence in the App for bringing services at their fingertips. Almost four million people have updated their mobile numbers using the App and around eight lakh fifty thousand people have used the App for updating their address. The app also includes features like lock or unlock in a single click, face verification for proof of presence, authentication history, and a QR-based editable contact card for easy sharing of contact instead of physical visiting cards.

**<><>AMAN/SAMARTH/1607 HRS**

**TAPAN DP-II 22.06.2026**

**STARMER-RESIGNS**

United Kingdom Prime Minister Keir Starmer has announced his resignation as Prime Minister and leader of the Labour Party, ending his

tenure at Downing Street amid growing internal pressure from his own party. Starmer stepped out of 10 Downing Street with his wife, receiving cheers and applause, before delivering his resignation statement. He recalled his arrival at Downing Street two years ago as "the proudest moment" of his life and said he entered politics with the aim of changing the lives of millions of people. He said that he will remain in post until new leader will be in place before Parliament returns in September.

**<><><>NEELAM/NET/1419 HRS**

**BS DP-II 22.06.2026**

**INDIA FIH PRO**

In opening match of London round of FIH Pro League, the Indian men's hockey team will take on arch-rivals Pakistan tomorrow. It will be the first time that India and Pakistan will lock horns since the Asian Champions Trophy clash in Hulunbuir, China in 2024 in which India won by 2-1. The head-to-head record between the two sides over the last 10 years is hugely in favour of India, who remain undefeated across 17 matches, with 15 wins and two draws. Indian hockey team would look to carry forward the momentum as it logged a 3-2 win over the world number two Netherlands yesterday in its final match of the Rotterdam leg of the FIH Pro League. The impressive victory featured goals from Jugraj Singh, Abhishek, and Rajinder Singh. In Rotterdam round of the tournament, India's other victory came against reigning world champions and world number five Germany.

**<<<>>> SANJIO/ PTI/ NET/ 1809**